మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 12 జూలై 2024 పేజీలు 8

- గుత్తేదారు ఇష్టారాజ్యం
- షోకాజ్ నోటీసులు బుట్టదాఖలు
- మంత్రి సీతక్క హెచ్చరికతోనైనా మారేనా?



# అంగన్ వాడీ సరుకులో.. అస్తవ్యస్తం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహిళ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు సరఫరా చేస్తున్న గుత్తేదారు పనితీరును అధికారులు అదుపులో పెట్టలేకపోతు న్నారు. టెండర్ ఎస్ఓపి మార్గ దర్శకాలను అతిక్రమించి చిన్నసైజు కోడిగుడ్లను సరఫరా చేస్తున్న కుళ్ళిన గుడ్లను పంపిణి చేస్తున్న అధికారులు కేవలం షోకాజ్ నోటీసులతోనే సరిపుచ్చుతున్నారు. నోటీసులు అందుకున్న గుత్తేదారులు వాటిని బుట్టదాఖలు చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలలో చాలా చోట్ల గుడ్లు సరఫరా ఇష్టారాజ్యంగా జరుగుతున్న పట్టించుకొనే నాథుడే లేడు అని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని నారాయణపేట, మక్తల్, మద్దూర్, మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, మనవపాడు, మల్దకల్ తదితర ప్రాజెక్టుల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టిక ఆహారం కాని కోడి గుడ్ల సరఫరగాని ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి అని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఒక్క మిడ్జిల్ మండలంలోనే అనేక అంగన్‌వాడీ సెంటర్లలో ఒకేసారి కుళ్ళిన కోడిగుడ్లు సరఫరా కావడంతో గర్భిణీలు, చిన్నారులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఇందుకు బాధ్యులైన గుత్తేదారుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా షోకాజ్ నోటీసులు ఇచ్చి సరిపుచ్చారు. కఠినమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శలు ఉన్నాయి. ఐసిడియస్ అధికారుల, ప్రాజెక్టు సూపర్‌వైజర్ల, అంగన్‌వాడీ టీచర్ల పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లే అంగన్‌వాడీ సెంటర్లకు గుడ్ల సరఫరా గందరగోళంగా మారింది అని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా శిశుసంక్షేమ శాఖామంత్రి సీతక్క అంగన్‌వాడీ సెంటర్లకు నాసిరకమైన సరుకులు, కోడిగుడ్లు పంపిణిచేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు. చాలా చోట్ల తక్కువ పరిమాణం ఉన్న గుడ్లు సరఫరా చేస్తున్నారు అని ఫిర్యాదులు తమ వద్ద ఉన్నాయి అన్నారు. కాంట్రాక్టర్ల పనితీరులో మార్పు కనిపించకపోతే వారిని బ్లాక్ లీస్టులో ఉంచుతాము అని మంత్రి హెచ్చరించారు. మంత్రి హెచ్చరికతోనైనా గుత్తేదారు పద్ధతిమార్చుకొని అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైనసరుకులను, గుడ్లను పంపిణి చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం

# నిరంతరం కృషి చేస్తాం

- ప్రతి బిజెపి కార్యకర్త గెలుపు కోసం సైనికుల పనిచేశారు
- మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా అభివృద్ధి. మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం అని పార్లమెంట్ ఎంపీ ఎలక్షన్లో ప్రతి బిజెపి కార్యకర్త ఒక సైనికుల దండులా కదలి పనిచేశారు అంటూ. బిజెపి జిల్లా ఎంపీ డీకే అరుణ అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి వరీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి. బిజెపి కార్యకర్తల. కృతజ్ఞత సభ. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. జిల్లా ఎంపీ డీకే. అరుణ .హాజరయ్యారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్లమెంటు ఎలక్షన్లో ప్రతిపక్ష నాయకులు ఇతర పార్టీల నాయకులు మనల్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టిన ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా నిలబడి గెలుచుకున్నామని ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నో సార్లు జిల్లాకు వచ్చారని మాగెలుపు ఖాయం అన్నారు. ఒక సీఎం హెూదాలో ఉండి మాట్లాడిన మాటలేనా అవి మొదటగా మాట్లాడడానికి మిగతా 2లో

# మక్తల్ ప్రజల దశాబ్దాల కల.. కోర్టు సాకారం

- మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**మక్తల్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ అభివృద్ధికోసం క్షణమైనా ఆలోచించకుండా ప్రాణాలిచ్చేందుకు సైతం ఏమాత్రం వెనుకాడనని, మక్తల్ అభివృద్దే తన అంతిమ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. దశాబ్దాలపాటు మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని, అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో స్థానికుడైన తనను ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మక్తల్ అభివృద్ధి కోసం రోజుకు 18గంటలు కష్టపడుతున్నానని, జీవితాంతం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మక్తల్ పట్టణవాసుల దశాబ్దాల కల అయిన కోర్టును మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ వాసులందరి తరపున ధన్యవాదాలు చెబుతున్నట్టు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్ లో కోర్టు కోసం సీఎం రేవంత్ ను అడిగిన వారం రోజుల్లోనే అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ స్పెషల్ సిఎస్ దగ్గరకు వెళ్లి త్వరగా కోర్టు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం సంతోషకరమని అన్నారు. కృష్ణ మండలంలోని సరిహద్దు గ్రామాల ప్రజలు కోర్టు కోసం నారాయణపేటకు వెళ్లి రావాలంటే 140 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి ఉంటుందని... కోర్టు ఆవశ్యకతను సీఎంకు వివరించగానే మంజూరు చేశారని తెలిపారు. అతి త్వరలో కోర్టును ప్రారంభించుకుందామని, దీంతోపాటు పశువుల సంత కోసం ఆరు ఎకరాల స్థలం, డిగ్రీ కళాశాల కోసం శాశ్వత భవనం ఇలా మక్తల్ నియోజవర్గంలో అత్యవసరమైన 28 పనులను క్రమ పద్ధతిలో పరిష్కరించుకుంటూ వెళ్దామని వాకిటి శ్రీహరి తెలిపారు. నర్వ, అమరచింతలో ఇంటర్ కాలేజీల ఏర్పాటుతోపాటు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పీహెచ్ సీలలో వైద్యుల నియామకం, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల



సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతాలు, పెన్షన్లు అందించడంతో పాటు. పాఠశాలలు ప్రారంభమైన రోజునే పుస్తకాలు, యూనిఫాంలు అందించిన మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఆరోగ్య సేవా కార్యక్రమాలలో ముందుంటా
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల డాక్టర్ రాజేష్ రెడ్డి




**బిజినపల్లి మేజర్‌న్యూస్:** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందివ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో టీజీఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సేవా కార్యక్రమాలలో ముందుంటానని ఆర్టీసీ ఉద్యోగులకు దంత వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు ఉంటే తాను సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి కొద్దిగా దూరం కావలసి వచ్చిందని ఎప్పుడూ ఎలాంటి సేవలు అవసరం ఉన్న తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. రీజియన్ పరిధిలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ ,వనపర్తి ఐదు డిపోలకు సంబంధించిన ఉద్యోగులు ఈ వైద్యశాలలో సేవలు పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీదేవి, డీఎం దేవరాజు, డాక్టర్ శైలజ, కాంగ్రెస్ నాయకులు రాంచందర్ మస్కూరి బంగారయ్య, రాగి మధుసూదన్ రెడ్డి, భగవంతు గౌడ్ ,రామకృష్ణ ముదిరాజ్, అల్లిపూర్ వెంకటస్వామి, గంగనమోని తిరుపతయ్య, గోవిందు నాయక్, సల్కార్పెట్ మాజీ ఎంపిటిసి అంజి, గుడ్ల నర్వ బాలస్వామి, కారుకొండ మాజీ సర్పంచ్ బాలరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం కృషి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

నేర్చుకోవాలి అని. అన్నారు కానీ ఏమైంది ఈసారి ప్రజలే తీర్పించారు మమ్మల్ని ఎన్నుకున్నారు ఎంపీ అభ్యర్థి మేమే గెలుచుకున్నాం అని వారు అన్నారు. కావున జిల్లా కోసం దేవరకద్ర నియోజకవర్గం కోసం నిరంతరం అభివృద్ధి వైపు కృషి చేస్తానని.. ముఖ్యంగా దేవరకద్రలలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కోసం తప్పనిసరిగా కృషిచేసి ఏర్పాటు అయ్యే విధంగా చొరవ ఇమిడియేట్లీ తీసుకుంటానని వారు అన్నారు.అదేవిధంగా. నియోజకవర్గ మండలాల్లో గ్రామాల్లో ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటీసీలు వార్డు మెంబర్లుగా బిజెపి నుండే గెలిపించుకోవాలని. ఆ గెలుపు కోసం కూడా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా నిలబడి ఎలక్షన్లో మనమే ముందు ఉండాలని వారు తెలిపారు. అనంతరం ఎంపీగా గెలిచిన మొదటిసారి దేవరకద్ర కు వచ్చినటువంటి డీకే అరుణ గారికి గజమాలతో కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో. బిజెపి రాష్ట్ర పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏగ్గని నరసింహులు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షురాలు పద్మజ రెడ్డి. వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా వర్ధన్ రెడ్డి. బిజెపి మండల అధ్యక్షులు కృష్ణంరాజు .వివిధ మండలాల గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ ప్రజల దశాబ్దాల కల.. కోర్టు సాకారం

(మొదటిపేజీ తరువాయి)

ఘనత రేవంత్ రెడ్డి సర్కారుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో రుణమాఫీతోపాటు ఇతర అన్ని హామీలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలకృష్ణారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, రవికుమార్, అయుబ్ ఖాన్, గోలపల్లి నారాయణ, తులసిరాజు, కట్టా వెంకటేశ్, బోయ వెంకటేశ్, శేఖర్ గౌడ్, ఫయాజ్, నూరుద్దీన్, లాలా, నాగరాజు, కావలి రాజేందర్, ఓబ్లేశ్, చందాపూర్ వెంకట్రాములు, గుంతలి రవి, కల్లూరి గోవర్ధన్, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పియులో వెబినార్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో లైఫ్ సైన్సెస్ లో జే జే ఆర్ ఎఫ్,నెట్,సెట్ ఏ విధంగా సాధించాలనే అంశాల పైన అవగాహన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాహుల్ సింగ్ ముఖ్య వక్తగా హాజరఉత్తరని తెలిపారు. ఈవెబినారును విద్యార్థులు ఉపయోగించు కోవాలని, దీనికి సంబంధించి పోస్టర్ను రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్, కన్వీనర్ లక్ష్మి లు ఉంటారని తెలిపారు.

## హుండీ లెక్కింపు ద్వారా రూ .58,66,623 లక్షల ఆదాయం



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ఒంటిని గురువారం రోజు పురంధర్ కుమార్ ఆధ్వర్యంలో 110 రోజుల హుండీ లెక్కింపును గురువారం రోజు చేపట్టారు. జోగులాంబ దేవి అమ్మవారి హుండీ ద్వారా 49 లక్షల 12 ,941, బాల బ్రహ్మేశ్వర స్వామి హుండీ లెక్కింపు ద్వారా రూ 937, 134, అన్నదాన సత్రం హుండీ ద్వారా 16 లక్షల 548 రూపాయలు మొత్తం ఉండి ఆదాయం కలిపి రూ. 58 లక్షల 66,623 ఆదాయం వచ్చినట్లు పిఓ తెలిపారు. అదేవిధంగా 3 అమెరికన్ డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు, 5 దీనార్స్ దుబాయ్, 10 సింగపూర్ డాలర్లు 5 రూపాయల కెనడా డాలర్లు 2 వచ్చాయని అన్నారు. 33 గ్రాముల మిశ్రమ బంగారం ,344 గ్రాముల మిశ్రమ వెండి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు యూనియన్ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సహకార సంఘాలే రైతుల అభివృద్ధికి జీవనాడులు

**ఐజ మేజర్ న్యూస్ :** భారతదేశంలో రైతు సహకార సంఘాలే ఎలాంటి అండలేని రైతులకు ఆసరాగా నిలుస్తున్నాయని, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని ఇండియన్ ఫార్మర్స్,ఫర్టిలైజర్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ (ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ) తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ ఎం .ఆర్ . కృపాశంకర్ అన్నారు. వ్యాపార విస్తరణలో భాగంగా గురువారం నాడు అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన సందర్శించి, సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తో ముచ్చటించారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా నానో యూరియా,నానో డిఏపి లాంటి లిక్విడ్ ఫర్టిలైజర్ ని తయారుచేసి అందించిన ఘనత ఇఫ్కో సంస్థదే అన్నారు.ఈ వానాకాలం సీజన్లో రైతులు క్రిమిసంహారక మందులను ముఖ్యంగా నానో యూరియా, డిఏపి లాంటి లిక్విడ్ ఫర్టిలైజర్ ను స్ప్రే చేయించేందుకు డ్రోన్లను ఉపయోగిస్తే అందుకు ఒక్క ఎకరాకు డ్రోన్ యజమాని వసూలు చేసే కిరాయిలో 100 రూపాయల సబ్సిడీని ఇచ్చి



ప్రోత్సహిస్తుందన్నారు. దీనివల్ల సమయం ఆదా తో పాటు పంటపై స్ప్రే చేసే క్రిమిసంహారక మందును మొక్కలు 80% పైగా వినియోగించుకునే వీలుంటుందన్నారు. డ్రోన్ సౌకర్యాన్ని అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ఆధ్వర్యంలో ఏర్పాటుచేయుటకు యత్నిస్తున్నట్లు ఆయన వివరించారు. అయిజ సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన క్రిమిసంహారక మందులు, అన్ని రకాల ఫర్టిలైజర్ ను అందుబాటులో ఉంచడంతో పాటు సామాన్య జనానికి చేరువయ్యే దిశగా, వారికి కూడా సహకార సంఘాల ద్వారా సేవలు అందించేందుకు సూపర్ మార్కెట్ ద్వారా నిత్యావసర వస్తువులను నాణ్యంగా ఉంచడంతో పాటు సరసమైన ధరలకు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా క్రిమిసంహారక మందులను, మూడు నాలుగు గ్రామాలకు కలిపి ఒక ఫర్టిలైజర్ సెంటర్ ను, అలాగే జిల్లాలో ఎక్కడలేని విధంగా అన్ని హంగులతో సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేసిన విషయం తెలుసుకొని అయిజ పిఏసిఎస్ ను సందర్శించినట్లు ఆయన వివరించారు.రైతులకు నానో ఫర్టిలైజర్ మరియు సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించేందుకు త్వరలో అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సును తమ ఇఫ్కో సంస్థ ద్వారా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈయన వెంట జోగులాంబ గద్వాల జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ గురురాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, సొసైటీ సిబ్బంది నరహరి, భీమార్జున్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పీయూ విద్యార్థినికి జేఎల్ ఫలితాలలో మొదటి ర్యాంకు

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగానికి చెందిన ఆఫ్రా నాజినిన్ టీజీపీఎస్సీ విడుదల చేసిన జూనియర్ లెక్చరల్ ఫలితాలలో కెమిస్ట్రీ సబ్జెక్టు ఉర్దూ మీడియంలో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంకును, మల్టీ జోన్ -%××% మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నదని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆఫ్రా 2020 -22 విద్యా సంవత్సరంలో పాలమూరు యూనివర్సిటీలో పీజీ కెమిస్ట్రీ సబ్జెక్టులో 94% సాధించి, యూనివర్సిటీ టాపర్ గా నిలిచింది. మహబూబ్నగర్ పట్టణానికి చెందిన వారి తండ్రి ఎండి జహురుద్దీన్ ప్రోత్సాహంతో చిన్నతనంలో నుంచే చదువులు రాణిస్తూ, కెమిస్ట్రీ



అధ్యాపకుల సలహా సూచనలతో టి జి ఎస్ పీ ఎస్ సి ఫలితాలలో సత్తా చాటింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర కిరణ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం నూర్జహాన్, జ్ఞానేశ్వర్, ప్రదీప్ తదితరులు ఆఫ్రా నజ్మీన్ ను అభినందించారు. అఫ్ర మాట్లాడుతూ, ఎలాంటి కోచింగ్ లేకుండా అధ్యాపకులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా నోట్ చేసుకొని చదివానని తెలిపారు. ఆడపిల్లల చదువుని ప్రోత్సహించినందుకు అఫ్ర తండ్రి జహీరొద్దీన్ ను అభినందిస్తూ సన్మానించారు.

# నిందితులను ఎన్కౌంటర్ చేయాలి

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడాల మండల పరిధిలోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన బోయ మద్దిలేటి లక్ష్మి దంపతులకు రెండవ కుమార్తెగా చిన్నారి వసంతి (9) ఆదివారం గ్రామంలోని పార్కులో ఆడుకుంటూ ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఎస్సీ యువకులు ముగ్గురు చిన్నారిని తీసుకెళ్లి క్రూరంగా హత్య చేయడం జరిగింది. ఇప్పటివరకు పాప ఆచూకీ తెలియకపోవడంతో గ్రామంలోని ఎత్తిపోతల పథకందగ్గర గాలింపు చర్యలు జరుగుతున్నాయి.



మున్సిపాలిటీలోని పైపాడులో వాల్మీకి గుడి ఆధ్వర్యంలో చిన్నారి వసంతి హత్యకు గురైన సంఘటన కు నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పైపాడు శ్రీనివాసులు మాట్లాడుతూ దుండగులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాలూకా ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మద్దిలేటి రాముడు శివ నరసింహ పరుశురాం బోయ వాల్మీకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## : డిఆర్‌డిఓ మూసాయిదా



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని డి ఆర్ డి ఓ మూసాయిదా అన్నారు. గురువారం మండల పరిధిలోని బైరంపల్లి రాణిపేట్ గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ మూసాయిదా పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్న మనం పీల్చే గాలి స్వల్పంగా ఉండాలన్న మొక్కలు నాటి ప్రతిరోజు వాటికి నీళ్లు పోయాలని మనం పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు ఇప్పటికే కాలుష్యంతో పలువురు రోగాల బారిన పడ్డారని ప్రతి ఒక్కరూ కనీసం 10 మొక్కలు నాటాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి ఏపిఓ రాజేష్. సుదర్శన్ వీణమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ సబ్ జూనియర్ పోటీలకు గోపాల్పేట విద్యార్థినిలు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి బాలికల ఫుట్బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ టీచర్ సురేందర్ రెడ్డి హెచ్ఎం రమాకాంతులు తెలిపారు ఎం మాధవి ఎం లావణ్య కె శైలజ ఎం లోకేశ్వరి కే స్వరూప ఎంపికయ్యారని వీరిని వనపర్తి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెబ్బేర్ లో సెలక్షన్ నిర్వహించగా అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు సందీప్ పాఠశాల ఉపాధ్యాయులు బాలికలను అభినందించారు.

## బాధితురాలి కుటుంబానికి అండగా ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన వారణాసి అలివేలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 3వేల రూపాయల ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు, బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం కల్పించారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడులా అండగా ఉంటూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నట్లు తన అనుచర వర్గం పేర్కొన్నారు, నియోజవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు ఉప్పల వెంకటేష్ నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్ర బృందం సభ్యులు దారమోని గణేష్, వట్టేపు కిషోర్, నాగరాజు, వట్టేపుగణేష్, అల్లుడు కృష్ణ, వెంకటేష్, హన్మంతు తదితరులు ఉన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కల్వకుర్తి మండలం ప్రభుత్వ పాఠశాలలలోని పదవ తరగతి లో టాపర్ గా వచ్చిన 19 మంది విద్యార్థులకు నగదు బహుమతితో పాటు శాలువతో సత్కరించారు, అదే విదంగా ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసింహ రావు, శోభన్ బాబు, బాదం రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, సదానందం గౌడ్, నిర్మల తదితరులు ఉన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**వంగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అధిక జనాభాతో కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సంతాన విషయంలోఒకరు ముద్దు ఇద్దరు హద్దు ముగ్గురు వద్దు అని వివరించారు. అధిక సంతాన నియంత్రణను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ శృతి సిహెచ్ ఓసుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యాపకులు నర్సింగ్ ఆఫీసర్ శైలజ హెల్త్ సూపర్వైజర్లు పద్మ రోజమ్మ హెల్త్ అసిస్టెంట్ మేషక్ ఏఎన్ఎంలు చంద్రకళ భాగ్యలక్ష్మి పి హెచ్ సి సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదలను అరికట్టడానికి కృషి చేయాలి

### - అంబటిపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్



**లింగాల, మేజర్ న్యూస్:** జనాభా పెరుగుదలను అరికట్టి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా నియంత్రణ ఆవశ్యకతను వివరిస్తూ ప్లే కార్డ్స్, నినాదాలతో అంబటిపల్లి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభా సమస్యలు సమాజంపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్,యం ఎల్‌హెచ్‌పి భారతి, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్ హెల్త్,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నడిగడ్డ ప్రజల గుండెల నిండా గులాబీ జెండా

### - బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి పోయి నడిగడ్డ ప్రజల గొంతు కోశారు

### - రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు గద్వాల్ నియోజకవర్గాన్ని, అభివృద్ధి బాటలో అడుగులు వేయించింది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని,దాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. ధరూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బల్గేర హనుమంతు నాయుడు, నాగర్ దొడ్డి వెంకట్రాములు,విష్ణు వర్ధన్ రెడ్డి, కురువ పల్లయ్య, బస్వరాజ్ కిషోర్ ,ప్రకాష్ గౌడ్ తదితరులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు రాక వానకాలం పంటల సాగు కోసం రైతుల అప్పులు చేసి ఆందోళన చెందుతున్నారని ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా 30 వేల కోట్ల రుణాలు చేసి రైతులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నట్లు ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని ఆరోపించారు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునే శ్రద్ధ రైతాంగం పై సీఎం శ్రద్ధ చూపించడం లేదు తొలి సంతకం రుణమాఫీ కోసమే అని ప్రసంగిగా ప్రగాల్బాలు పలికి ఏడు నెలలు దాటిన అమలు చేయకపోవడం దారుణమని . రిజర్వాయర్ల పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు, మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నింటికీ మళ్ళీ జీవం పోసింది కేసీఆర్ సర్కారేనన్నారు.ప్రజల కోరిక మేరకు గద్వాల్ కేంద్రంగా జోగులాంబ జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు అద్భుతమైన పరిపాలన భవనాలనతో పాటు మెడికల్, నర్సింగ్ కళాశాలలనూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతు బంధు, భీమా, కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,గురుకులాలు తదితర 450కి పైగా సంక్షేమ పథకాలు, నిర్లక్ష్యానికి గురైన గద్వాల్ ప్రాంతానికి సంజీవనిలా పనిచేశాయన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం కన్న తల్లికి తిండిబెట్టలేనోడు,పిన తల్లికి బంగారు గాజులు చేయిస్తానని ప్రగల్భాలు పలికినట్లుగా ఉందన్నారు. రైతు బంధు రాక,కరెంట్ కోతలు,విత్తనాలు, ఎరువుల కొరతతో పాలమూరు పల్లెలు విలవిలాడుతుంటే,సీఎం మాత్రం ఫిరాయింపుల పనిలో బిజీగా గడుపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడు నెలలు నడుస్తున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్న అవన్నీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా ,నడిగడ్డలో బీఆర్ఎస్ ఊరూరా జనపోరును ఉధృతం చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా,నడిగడ్డలో పెండింగ్ పనుల పూర్తి,ప్రతి ఇంటి మహిళకూ నెలనెలా 2వేల500లు,పింఛన్లు 4వేలకు పెంపు తదితర అనేక కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల అమలుకోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అన్యాయాలపై నిరుద్యోగులు, విద్యార్థులు పోరాటం మొదలుపెట్టారని, రైతులు, మహిళలు, బీసీ, దళిత,మైనారిటీలు కూడా ఆగ్రహంతో ఉన్నారని, వారూ తిరగబడటం ఖాయమని అన్నారు. నడిగడ్డలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెడ్పీ చైర్మన్ పీఠం తో పాటు అన్నింటినీ సునాయాసంగా కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి రక్ష అని అన్నారు. ఒకరిద్దరు ప్రజా ప్రతినిధులు పార్టీ మారినా, బలమైన నేతలు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని అన్నారు.గద్వాల్ నియోజకవర్గంలో నిజమైన ప్రజల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అయితే, బిజెపి, కాంగ్రెస్ లు ఎవరివో అందరికీ తెలిసిన సత్యమేనన్నారు.త్వరలో గద్వాల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభను నిర్వహించి, కేటీఆర్,హరీష్ రావులను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తామని తెలిపారు.త్వరలో గద్వాల్ లో బీఆర్ఎస్ ప్రజా ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభ ముఖ్య అతిథులుగా కేటీఆర్, హరీష్ రావు గద్వాల్ నియోజకవర్గంలో ప్రజల పార్టీ బీఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపిలు ఎవరివో అందరికీ తెలుసు గద్వాల్ నియోజకవర్గ అభివృద్ధికి బాటలేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బల్గెర హన్మంతునాయుడు, అంగడి బస్వరాజు,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మాజీ జోగుళాంబ దేవాలయ చైర్మన్ రవి ప్రకాష్ గౌడ్, వెంకటేష్ నాయుడు,బొమ్మల రామకృష్ణ ముదిరాజ్, బొప్పల శ్రీనివాసులు, టీఆర్ఎస్వి సీనియర్ నాయకులు, కుర్వ పల్లయ,మోనేష్, మాల మల్లికార్జున్, వీరేష్,మంద మల్లి, పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### - విధులకు బహిష్కరించిన న్యాయవాదులు - కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే, వెంకటరమణ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** న్యాయవాది పై దాడి చేసిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే, వెంకటరమణ అన్నారు. గురువారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులకు బహిష్కరించారు, ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సిద్దిపేటలో అడ్వకేట్ ఎన్, రవికుమార్ పట్ల ఆ పట్టణ టూ టౌన్ ఏఎస్ఐ ఉమా రెడ్డి దాడి చేసి కొట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, భద్రాచలంలో న్యాయవాదిని బేడీలు వేసి అరెస్టు చేసిన సంఘటన మరువకముందే సిద్దిపేట సంఘటన జరగడం హేయ మైన చర్య అన్నారు. ప్రభుత్వ ఉదాసీనత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలన కిందిస్థాయి పోలీసులు, హంతకులు దొంగలపై చూపాల్సిన ప్రతాపాన్ని న్యాయవాదులపై చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు, న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాజ్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, జె, లక్ష్మీనారాయణ, జి, వెంకట్ గౌడ్, సి, కృష్ణయ్య, అమరేందర్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు జయంత్ కుమార్, రామ్ గోపాల్, ఎస్ మల్లేష్, బీ, మల్లేష్, ప్రశాంత్, శివకుమార్, శ్రీకాంత్, శ్రీను తదితరులు ఉన్నారు.

## జనాభా సమస్యలు, సుస్థిర అభివృద్ధికి అవగాహన పెంచడం కోసమే ర్యాలీలు

### - డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంకట దాస్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జనాభా సమస్యల గురించి మరియు సుస్థిర అభివృద్ధికి అవగాహన పెంచడం కోసమే ప్రపంచ దినోత్సవం సందర్భంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ డిఎంహెచ్వో వెంకట దాస్ అన్నారు. జిల్లా ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ప్రపంచ దినోత్సవం సందర్భంగా జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్ దాస్ మరియు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా నియంత్రణ అందరి బాధ్యత అని జనాభా నియంత్రణ గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆరోగ్యకరమైన సమయం కానుపుల మధ్య తల్లి బిడ్డల సంక్షేమం ఎంతో అవసరమని, చిన్న వయసులో అమ్మాయిలకు వివాహాలు చేయకూడదని అమ్మాయిలకు 21 సంవత్సరాలు అబ్బాయిలకు 25 సంవత్సరాలు నిండిన తర్వాతనే తల్లిదండ్రులు వారికి వివాహం చేయాలని తెలిపారు. లింగ సమానత్వం తల్లి బిడ్డల ఆరోగ్యం మరియు యువత సాధికారత వంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. తదనంతరం జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ సమావేశ మందిరంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కృష్ణ మోహన్, నరసింహ డిప్యూటీ డెమో, మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, %ూమీ% ఆర్ శ్రీనివాసులు మరియు డిపిఓ ,%ూూ, ఎజుూం .ూ.వీూనూ. ూచీవీం పిహెచ్సి వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
12 జూలై 2024

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ తారా సింగ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ తార సింగ్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకోవద్దని అమ్మాయిలు 21, సంవత్సరాలు, అబ్బాయిలు 25 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని తెలియజేశారు, అర్హులైన దంపతులు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ (దూరం) పాటించాలని, దీనివలన తల్లి బిడ్డలు శ్రేయస్కరంగా ఉంటారని, అంతర, ఛాయా నోటి మాత్రలు, ఐయుసిడి వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అందులో అందుబాటులోకి వచ్చాయని, అర్హులైన దంపతులు బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం పాటించడానికి వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, ఓ శ్రీను ,పర్యవేక్షణ సిబ్బంది, ఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దోడ్డి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గురువారం పంచాయతీ కార్యదర్శి అధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ పంపిణీ చేసిన మొక్కలు పంట పొలాల గట్ల మీద మరియు ఇంటి పరిసరాల్లో నాటాలని సూచించారు. నాటి వదిలేయకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివరాజ్, మాజీ ఉప సర్పంచ్ అశోక్, ఆనంద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి – ఏబీవీపీ సురేష్



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరియు హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేష్ మాట్లాడుతు. విద్యార్థుల సమస్యలపై గద్వాల కలెక్టరేట్ ముట్టడికి ఏబీవీపీ పిలుపునివ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచినా ఇప్పటివరకు రాష్ట్రంలో మద్యానికి మినిస్టర్ ఉన్నాడు కానీ విద్యాశాఖకు మాత్రం మినిస్టర్ లేడు దీన్నిబట్టి ప్రభుత్వం విద్యార్థులకు ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో అర్థమవుతుంది విద్యరంగ సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా పాలన భవనాన్ని కూడా ముట్టడిస్తామని ఏబీవీపీ హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో నరేష్, నరేష్ పటేల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ పదవి బాధ్యత స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** హైదరాబాద్ గాంధీభవన్లో నిర్వహించే ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం పదవి బాధ్యత స్వీకార మహోత్సవ సభను కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు కాంగ్రెస్ పార్టీకి చేసిన కృషిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రీతంకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పజెప్పడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మండలాల ఎస్సి విభాగం మండల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

# పాలెం డిగ్రీ కళాశాలకు అటానమస్‌తో 60 ఏళ్ల కల సాకారం

### - హర్షం వ్యక్తం చేసిన పూర్వ విద్యార్థుల సంఘం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిపాలెం గ్రామంలో 60 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు అటానమస్ గుర్తింపుతో అరుదైనగౌరవం దక్కిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యారాణి అన్నారు పాలెం కళాశాల అటానమస్ అర్హత సాధించిన శుభ సందర్భంగా పాలెం కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యారాణి మాట్లాడుతూ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల, అధ్యాపకేతరుల బృందం కృషి అనిర్వచనీయం, అమోఘం. అని ఇప్పటికి మూడు సార్లు కళాశాల న్యాక్ గ్రేడింగ్ లో అభివృద్ధి, అంకిత భావంతో పనిచేసే సిబ్బంది దొరకడం ఈ కళాశాలకు మహద్భాగ్యం. యుజిసి న్యూ ఢిల్లీ, రాష్ట్ర ఉన్నత విద్యా కమీషనర్, పాలమూరు విశ్వవిద్యాలయం వారు అడిగిన సమాచారాన్ని సమర్పించుటలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కీలక పాత్రవహించారు. కళాశాలలో ప్రతి విద్యా సంవత్సరం లో నిర్వహించే వివిధ కార్యక్రమాలతోపాటు, విద్యార్థుల ఉన్నత విద్యకోసం పాటు పడడమే కాకుండా, న్యాక్ వర్క్ కు గానీ, అటానమస్ ప్రతిపాదనకు గానీ, కావలసిన నివేదికను సిద్ధపరిచి, యూజీసీ న్యూఢిల్లీ, ఉన్నత విద్యా కమీషనర్ వారికి అందజేయడం వలన వారు కళాశాలను సందర్శించి ఇక్కడున్న వసతులను, విద్యార్థుల అభివృద్ధిని బాగా పరిశీలించి, ఈ అరుదైన, అపూర్వమైన, అటానమస్ స్థాయి గుర్తింపును ప్రకటించడం జరిగిందని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోనే కలికితురాయిగా, మేలు బంతిగా, చరిత్ర గలిగిన కాలేజీగా బడుగు బలహీనుల అభివృద్ధికి విద్యనే కారణమని దార్శనిక దృష్టితో ఆనాడే ఆలోచించి, ఈ సంస్థను స్థాపించి కలలుగన్న ఆటానమస్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాలగా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండవదిగా ఉన్నత గౌరవాన్ని దక్కించుకున్నదని, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. విద్యారాణి తెలిపారు. అటానమస్‌తో కళాశాలకు అదనపు మౌలిక వసతులు,విద్యార్థుల వసతిగృహం, కొత్త కోర్సులు రావడం తో పాటు సిలబస్ రూపకల్పన మరియు మూల్యాంకనం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ సిబ్బంది మరియు విద్యార్థులు, గ్రామ పెద్దలు, పాలెం గ్రామంలో అటానమస్ విజయోత్సవ ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా సుబ్బయ్య విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ శుభ తరుణంలో పాలెం పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు,సిపిడిసి సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొని అభినందించారు. ఈ విజయాన్ని చూసి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం కృష్ణయ్య, సిపిడిసి సభ్యులు గాడి సరేందర్, డా. సి. నాగరాజు, డా.కె. సుష్మ, కె. రాధాకుమారి, డి. శివ, పి. నాగలింగం, ఎం. రామకృష్ణ, స్వప్న, కె. రవికుమార్, జి రమేశ్, యాదగిరి, డి.కృష్ణ తేజ,ఎస్. ప్రవళిత, ఏ. మనోజకుమార్, ప్రకాష్, ఎం. డి. హమీద్ పాషా, మహేశ్వర్జీ, యాదగిరి, కురుమయ్య, అక్బర్, బాలస్వామి, నాగేష్, మొదలైన వాళ్లు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ధరూర్ మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు 2,51,000 మంజూరైనది. బజారన్న తండ్రి లచ్చన్న కు చికిత్సనిమిత్తం 22500 రూపాయల చెక్కును. సయ్యద్ భాష తండ్రి రామన్న కు చికిత్స నిమిత్తం 45000 రూపాయల చెక్కును. రాజు తండ్రి మల్దకంటన్న కు చికిత్సనిమిత్తం 5500 రూపాయల చెక్కును. పెద్ద దేవాన్న తండ్రి పెద్ద నరసన్న కు చికిత్స నిమిత్తం 12000 రూపాయల చెక్కును. కటిక షఫీ తండ్రి కటిక గౌస్ కు చికిత్స నిమిత్తం 16500 రూపాయల చెక్కును. శ్రీనివాసులు తండ్రి తిమ్మప్ప కు చికిత్స నిమిత్తం 21000 రూపాయల చెక్కును. లక్మి తండ్రి ఈదన్న కు చికిత్స నిమిత్తం 42000 రూపాయల చెక్కును.పద్మమ్మ తండ్రి ఈరన్న కు చికిత్స నిమిత్తం 19500 రూపాయల చెక్కును. వెంకటేశ్వరి తండ్రి దేవేందర్ రెడ్డి కు చికిత్స నిమిత్తం 45000 రూపాయల చెక్కును. లక్ష్మీ తండ్రి సవారన్న కు చికిత్స నిమిత్తం 13500 రూపాయల చెక్కును.సత్యన్న తండ్రి చిన్నయ్య కు చికిత్స నిమిత్తం 8500 రూపాయల చెక్కును. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, విజయ్ భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, వీరన్న గౌడ్, ఆంజనేయులు, వీరారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

### - మారేడు శివశంకర్ - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్‌లో ఏఐటియుసి కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఆగస్టు 3,4, 2024 తేదీలలో జరుగు శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి అణిచివేతను వ్యతిరేకంగా ఐఏటిసి అనేక పోరాటాల నిర్వహించిందని ఆర్టీసీ, అంగన్వాడి, హమాలీలు, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, ఆశా సిబ్బంది, నేషనల్ హెల్త్ మిషన్ కాంటాక్ట్ ఉద్యోగులు,2వ, ఏఎన్ఎంలు, స్కూల్ స్వీపర్స్, మిషన్ భగీరథ కాంటాక్ట్ కార్మికులు, గ్రామపంచాయతీ కాంటాక్ట్ కార్మికులు, ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో కార్మికులు, లోడింగ్ అన్లోడింగ్ హామాలి కార్మికులు, నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి కార్మికుల కార్మికుల వేతనాలు పెంపుకై,ఆటో డ్రైవర్స్ ను ప్రభుత్వం ఆదుకోవాలని,జాతీయ ఉపాధి హామీ కూలీలకు రోజువారి 700 రూపాయలు ఇవ్వాలని, ఎంజికేఎల్ఐ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అందరికీ సమాన పనికి సమాన వేతనం దక్కాలని ఎన్నో అలుపెరుగని పోరాటాలు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్నామని మారేడు శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు తప్పేట కిరణ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు కళావతి ఆశా వర్కర్, కే, శివ కృష్ణ, పెయింటర్స్ జిల్లా అధ్యక్షుడు భీమ్రావు, కృష్ణ, భవన నిర్మాణ కార్మికుడు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలపై కలెక్టర్ల ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు కి అందజేశారు . కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రతినెలా మొదటి తారీకు రోజునే పెన్షన్ ఇస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు. నగదు రహిత వైద్య చికిత్స అందించే %జుఎూ% పథకం సక్రమంగా అమలుపరుస్తూ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటలలో వైద్యమును సత్వరమే అందించాలని, మొదటి పెరివిజన్ కమిషన్ సిఫారసు మేరకు మూల వేతనంలో ఒక శాతము మిన హాయించి ఈ హెచ్ ఎస్ సేవలందించుటకు నగదు రహిత వైద్య చికిత్స అందించుటకు ఏర్పాటు చేయాలని అన్నారు. కమిటేషన్ ద్వారా పొందిన మొత్తాన్ని 15 సంవత్సరాలలో రికవరీ చేయబడుతున్నదని కానీ ప్రస్తుత వడ్డీ రేట్ల ప్రకారం 10 సంవత్సరాల 8 నెలలు చెల్లిస్తే సరిపోతున్నందునఆ విధంగా మినహాయింపును సరిచేయాలని ఇట్టి విధానం ఇప్పటికే కేరళలో 12 సంవత్సరాలకు కుదించి నందున మన రాష్ట్రంలో కూడా రికవరీని 12 సంవత్సరాలకు తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇవ్వవలసిన డి ఆర్ లు 4 విడుదల చేసి ఏక మొత్తంలో చెల్లించాలని అన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించుటకై ప్రభుత్వ ఉన్నత అధికారులతో సమావేశాలను ఏర్పరిచి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకట్ శెట్టి, మండల శాఖల నుండి సురేందర్, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,చెన్నయ్య జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య తదితరులు పాల్గొని వినతిపత్రం సమర్పించినారు.

## రాష్ట్రస్థాయి బాలబాలికల కోచ్‌గా సి.అమ్రేష్



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ఎంపికలో ఈనెల 12న హైదరాబాద్ అకింపేట క్రీడా పాఠశాలలో జరుగు రాష్ట్రస్థాయి ఎంపికలో నారాయణపేట జిల్లా నుండి పాల్గొంటున్న 30 మంది బాలబాలికలకు కోచ్ గా మక్తల్ శాంతి నికేతన్ పాఠశాల పిఈటి,సి.అమ్రేష్ ను నియమించినట్లు జిల్లా డివైయస్ఓ వెంకటేష్ శెట్టి సమాచారమిచ్చినట్లు విశ్రాంత పీఈటి బి.గోపాలం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పాట శాల ఎంపికలో పాల్గొంటున్న బాల బాలికలకు కోచ్ గా నియమితులై, తరలి వెళ్లిన సి.అమ్రేష్ ను జిల్లా డివైయస్ఓ వెంకటేష్ శెట్టి, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం, శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ డివి. చారి, ఉపాధ్యాయ బృందము అభినందించారు.

## బిజినపల్లిలో ప్రపంచ దినోత్సవ ఆరోగ్య ర్యాలీ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని బిజినపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య సిబ్బందిచే ప్రపంచ దినోత్సవ ఆరోగ్య ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ ఎం శివకుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న జనాభా నియంత్రణ కొరకు కుటుంబంలోని భార్య లేక భర్త తప్పనిసరిగా ఒక రకమైన కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని అన్నారు. జనాభా పెరుగుదలతో సామాజికఅనర్థాలకు దారితీస్తుందని కుటుంబ గయ ఖర్చులు విపరీతంగా పెరుగుతాయని అన్నారు. పరిమిత కుటుంబం సామాజిక వసతులకు అనుగుణంగా జీవిస్తుందని ఆరోగ్యంగా ఉండడానికి వ్యయాఖర్చులు, కుటుంబ పోషణ ఖర్చులు వారి సంపాదనకు సరిపోతుందన్నారు. ఇంటింటా ఆశ ఆరోగ్య కార్యకర్తలు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వై.శ్రీనివాసులు, కే గంగ, మంగ, పి.మురళి గౌడ్, నువ్వే పెట్టు మంచి రామలింగమ్మ, బేబీ ఉమా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో జీవన నైపుణ్యాలను పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే

### - మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బదిలీపై వెళ్లిన నారాయణ మొహీనుద్దీన్ ను ప్రమోషన్ పై వెళ్లిన కుసుమ రమేష్ లను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడుకోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా జి హెచ్ యం అనిల్ గౌడ్ మాట్లాడుతూ... ప్రమోషన్ పై వెళ్లిన బదిలీపై వెళ్లిన ఏ పాఠశాలకు వెళ్ళినా విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యమని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పరితనము, జీవన నైపుణ్యాలను మనం పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులకు ఉన్నదని వృత్తిలో సంతోషం ఇచ్చేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని విద్యార్థులకు పాటుపడే ఉపాధ్యాయులను విద్యార్థులు ఏనాడు మరువలేరని, అందుకే ఇప్పుడు ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థి తన బిడ్డనే అనుకుని ఆత్మీయతతో పలకరించి ఆసక్తితో విద్యాబోధన చేసినట్లయితే విద్యార్థుల మనసుల్లో చిరస్థాయిగా మిగిలిపోతాము అని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి ఉన్నత లక్ష్యాలను కలిగి ఉన్నత స్థానాలకు ఎదగాలని లక్ష్యసాధన మనసులో ఉంచుకొని తన జీవన ప్రయాణం కొనసాగించినట్లయితే తప్పనిసరి పరిస్థితుల్లో జీవితంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు నాగార్జున, రాజగోపాల్, శంకరయ్య, ప్రహ్లాద్, నరసింహులు వెంకటయ్య, లక్ష్మి, హేమ కుమారి, అనురాధ, కృష్ణవేణి ,లక్ష్మయ్య శ్రీనివాసులు, మీనా కుమారి పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే






**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇటీవలే బదిలీ అయినా ఉపాధ్యాయుల సన్మానం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బదిలీ అయిన ఉపాధ్యాయులను ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువా మోమెంటో జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ధరూర్ పాఠశాలనులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి ఏక్కడ లేని విధంగా ధరూర్ మండలలో జిల్లా పరిషత్ పాఠశాలను అన్ని రకాల హంగులతో ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు, టేబుల్స్, అన్ని రకాల పాఠశాలలోని కంప్యూటర్స్, వదినకు కథలు మోడల్ పాఠశాలగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే విద్యపై ప్రత్యేక దృష్టి వహించి ప్రతి పాఠశాలను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయుల బదిలీపై ధరూర్ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రుల తర్వాత ఎక్కువగా ఉపాధ్యాయులతోనే స్కూళ్లు సమయం గడుపుతారు. ఈ పాఠశాల రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో జరిగింది ఇక్కడ చదువుకున్న విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఇంటర్నెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థి విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుకోవాలి అలాగే మీ ప్రాంతంలో త్వరలో డిగ్రీ కళాశాల తరగతులు కూడా ప్రారంభం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థులు నర్సింగ్ వైపుగా వెళ్తే నర్సింగ్ కాలేజీ కూడా మన గద్వాల కొనసాగుతుంది త్వరలోనే మెడికల్ కాలేజీ కూడా తరగతులు ప్రారంభం కాబోతున్నాయి. అదేవిధంగా భవిష్యత్తులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తాను కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువుకోవాలి చదువుల నిర్లక్ష్యం చేయకుండా మధ్యలో చదువును వదిలేయరాదు. భవిష్యత్తులో గద్వాల అన్ని రకాలైన కోర్సులకు సంబంధించిన వాటిని కూడా తీసుకువచ్చి ఏ దూర ప్రాంతాలకు పేద ప్రజలు పేద విద్యార్థులు వెళ్లే పరిస్థితి లేకుండా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మీరు చదువుకున్న పాఠశాలను మీ ఉపాధ్యాయులకు మీ తల్లిదండ్రులకు గద్వాల ప్రాంతానికి మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషిచేసి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ చదువుల తల్లి సరస్వతి దేవి అని కోరుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, దౌలన్న, పాఠశాల ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అటానమస్ స్టేటస్ దక్కించుకున్న ఏకైక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల

### - ఆనందం వ్యక్తపరచిన కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌చే స్వయం ప్రతిపత్తి హోదా పొందడంతో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది గురువారం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అటానమ స్టేటస్ సర్టిఫికెట్ను పాలమూరు యూనివర్సిటీ ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ అందుకున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ ,పిజి కళాశాలకు అటానమస్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం .ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ, స్వయం ప్రతిపత్తి అనేది కొన్ని ఉన్నత విద్య ప్రమాణాలు పాటించే కళాశాలలకు ఇవ్వబడిన స్వేచ్ఛ మరియు కళాశాల యొక్క ప్రస్తుత అవసరాల ఆధారంగా ఆ పాఠ్యాంశాలను అభివృద్ధి చేయడానికి మంజూరు చేయబడుతుందన్నారు.గ్లోబల్ ఎంప్లాయిబిలిటీ స్థాయికి అనుగుణంగా సొంతంగా కోర్సులను అభివృద్ధి చేస్తాయి, వారి సొంత పరీక్షలను నిర్వహిస్తాయన్నారు. షెడ్యూల్ ప్రకారం ఫలితాలను ప్రచురిస్తాయి, ఎన్టీఆర్ కళాశాల అటానమస్ స్టేటస్ తో కళాశాల అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, అటానమస్ హోదాతో కళాశాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అడ్మిషన్ విధానం సులభం మరియు సరళంగా ఉంటుంది .పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో భవిష్యత్తులో గ్రాడ్యుయేట్లకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా డిజైన్ చేస్తారు, విద్యార్థులు నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో స్నేహపూర్వక బలమైన బంధాలను ఏర్పరచుకుంటారు. పరిశ్రమలతో పరస్పర సంబంధాల అవగాహన ఒప్పందంతో స్వయం ప్రతిపత్తి గల సర్టిఫికెట్స్, కోర్సుల రూపకల్పనలో, విద్యార్థులకు అదనంగా సంబంధిత రంగాలలో జ్ఞానం మరియు నైపుణ్యాన్ని పెంపొందించడానికి నేషనల్ సెమినార్లు, వర్క్ షాపులు, ఈవెంట్లు, సింపోజియంలు మరియు అతిథి ఉపన్యాసాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కళాశాల యొక్క పాఠ్య ప్రణాళిక కొత్త ట్రెండ్లతో అప్డేట్ గా ఉంటూ ప్రవేశం నుండి విజయవంతమైన ప్లేస్మెంట్ ల వరకు విద్యార్థి పురోగతిని సులభతరం చేయడానికి సహాయపడతాయి. డిజిటల్ టెక్నాలజీ మరియు అధునాతన సాధనాల యొక్క గణనీయమైన ఉపయోగంతో ఉన్నత విద్యా ప్రమాణాలను విద్యార్థుల్లో పెంపొందించుకోవచ్చు. అకాడమిక్ ఫ్లెక్సీబిలిటీ అనేది కోర్సుల కాలపరిమితి ఇంటర్ డిసిప్లినరీ ఎంపికలు అలాగే కళాశాల క్రెడిట్ సిస్టమ్ కలిగి ఉంటుంది విద్యార్థులు విభిన్న కార్యకలాపాల ద్వారా ఉన్నత స్థాయి ఆలోచన మరియు పరిశోధనలో పాల్గొనేలా చేస్తాయి. ఇంటర్వ్యూలు, ప్రజెంటేషన్లు, ప్రయోగాలు, అభ్యాసాలు మరియు ఇంటర్నెట్ షిప్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పరిశోధన ఆవిష్కరణలు మరియు రూపకల్పనలనేవి పరిశోధనా సంస్కృతిని ప్రోత్సహించడానికి మరియు సమాజాన్ని ప్రభావితం చేసే పరిశోధనలను ప్రారంభించేందుకు అధ్యాపకులను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. విద్యార్థులకు అకాడమిక్ ఇతర ప్రోగ్రామ్లను నిర్వహించడానికి తగిన మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలను మెరుగుపరుచుకోవచ్చు, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన సర్టిఫికెట్స్ ను ప్రధానం చేస్తారు అంటూ కళాశాల ప్రిన్సిపల్ వివరించారు. ఈ కార్యక్రమంలో అటానమస్ నోడల్ ఆఫీసర్ ఆర్. లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్ శ్రీపాద గంగాధర్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పియు ఎంబీఏ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** హిందూస్థాన్ కోకా కోలా ప్రైవేట్ లిమిటెడ్ మియాపూర్ హైదరాబాద్‌కు పాలమూరు యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ విభాగానికి చెందిన యూనివర్సిటీ పీజీ విద్యార్థులు సందర్శిస్తారని గురువారం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆ శాఖ యొక్క సరఫరా గొలుసు నిర్వహణను గమనిస్తారని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ కె నాగసుధ, జావీద్, డాక్టర్ అరుంధతి రెడ్డి, పి ఆర్ ఓ డాక్టర్ ఎస్ రవికుమార్ సమక్షంలో డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎంబిఎ విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించడానికి పారిశ్రామిక సందర్శనను ఏర్పాటు చేసినందుకు పాలమూరు విశ్వవిద్యాలయం పాలమూరు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా ప్రవీణ ,పిజి కళాశాల విద్యార్థులను అభినందించారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



**ఐజ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని యాపదిన్నె యుపిఎస్ పాఠశాలలో ఆరేళ్లపాటు పనిచేసి విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని గ్రామస్తులు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కే.కృష్ణయ్య, ఉపాధ్యాయులు భీముడు, సతీష్ లు ఇటీవల బదిలీపై వెళ్లారు. ముగ్గురు ఉపాధ్యాయులను గురువారం గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు శాలువలు, పూలమాలలు వేసి అభినందించారు. పాఠశాలలో చదువుతున్న వందల మంది విద్యార్థులను గురుకులాలకు పంపించిన ఘనత ఉపాధ్యాయులది అని ప్రశంసించారు. పాఠశాలకు వచ్చిన కొత్త ఉపాధ్యాయులు కూడా అదే స్ఫూర్తితో విద్యాబోధన చేసి నిరుపేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు రాజేష్, లక్ష్మణ్ సూర్య శేఖర్ అనురాధ అంగన్వాడి టీచర్ లక్ష్మిదేవమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకి దేవాలయానికి 30 వేల రూపాయలు విరాళం : శివాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో వాల్మీకి దేవాలయ అభివృద్ధి కోసం జనరస్ హార్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ రఘురాం శివంత్ రెడ్డి 30 వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ అధ్యక్షుడు గడ్డం నరసింహ, ఉపాధ్యక్షులు చిన్న అయ్యన్న, చిన్న వెంకటన్న, మాజీ ఎంపిటిసి అయ్యన్న, డ్రైవర్ కొండప్ప, బోయ అంజప్ప, గుడిసె రాములు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఏర్పాటు పై హర్షం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణానికి మున్సిఫ్ కోర్టు మంజూరు కావడంతో మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు పల్లె సురేష్ హర్షం వ్యక్తంచేశారు. గురువారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారథ్యంలో మక్తల్ మున్సిఫ్ కోర్టు మరియు ఫస్ట్ క్లాస్ సివిల్ పోస్టు ను మంజురు చేస్తూ బుధవారం జీవో విడుదల కావడంతో ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తూన్న నియోజకవర్గ ప్రజల కల ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి వలనే సాకారం కావడంతో సంతోషం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవం సంద‍ర్భంగా గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని దౌదర్ పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు వైద్యాధికారి డాక్టర్ ఏంజెల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నూతన దంపతులకు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో సంగాల ఎంఎల్ హెచ్పి డాక్టర్ అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ విజయభాస్కర్, టీచర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఏఎన్ఎం రాధ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు వైద్యం దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



**ఐజ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజలకు విద్యతో పాటు వైద్యం కూడా దూరం చేయాలనే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. గ్రామాలలో పేదలకు వైద్యం అందించేందుకు నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. గురువారం ఆయన ఐజ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వైద్య విధానంలో కీలకంగా పనిచేసే వైద్య విధాన పరిషత్తును రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కుట్రలు పడుతుందో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎక్కువ దూరం ప్రయాణం చేయలేని వృద్ధులు,వికలాంగులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి 30 కిలోమీటర్ల పరిధిలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ లను ఏర్పాటు చేస్తే అత్యవసర పరిస్థితులలో రోగుల పరిస్థితి దయానియంగా మారుతుందన్నారు. వైద్య విధాన పరిషత్ లో ఉండే కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రులను పూర్తిగా తొలగించేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. రోగులకు మెరుగైన సదుపాయం కల్పించే కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రుల రద్దును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్ ,గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్, రాజు, గద్వాల నియోజకవర్గం ఉపాధ్యక్షులు సవరన్న, అయిజ మండల నాయకులు చిన్న, నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి అత్యంత హేయమైనది



**పాలమూరు మేజర్ న్యూస్ :** న్యాయవాదిపై దాడి అత్యంత హేనీయమైనదని జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అన్నారు. సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్ పై దాడి చేసిన పోలీసులను వెంటనే అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలని మహబూబ్నగర్ జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. కోర్టు గేటు ముందు జరిగిన నిరసనలో పలువురు న్యాయవాదులు మాట్లాడారు. న్యాయవాదులపై దాడులను ఖండించాలని, రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై హత్యాకాండలు జరగడం దుర్మార్గమన్నారు. విధి నిర్వహణలో ఉన్న న్యాయవాది రవికుమార్ పై ఏఎస్ఐ దురుసుగా ప్రవర్తించడమే గాక,దాడి చేయడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వెంకటేష్, జిల్లా న్యాయవాదుల సంఘం సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

### - తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వేలాది మంది వర్కర్స్ మల్టీపర్పస్ వర్కర్స్ అతి తక్కువ జీతం తీసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయి గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకుండా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా గ్రామపంచాయతీలలో వర్కర్లను వెట్టిచాకరు చేస్తూ వచ్చారు. కనీసం ప్రభుత్వమైన మారితే కార్మికుల కష్టాలు తీరుతావని అనుకుంటే ఈ ప్రభుత్వము కూడా కార్మికులపై సవతి ప్రేమ చూపిస్తూ వస్తుంది. గ్రామపంచాయతీ వర్కర్లకు దాదాపుగా రెండు నుంచి 8. 9. నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం అనేది సిగ్గుచేటు అయితే చిన్న గ్రామపంచాయతీలులో దాదాపుగా 12 నెలల వరకు కూడా జీతాలు రానటువంటి పరిస్థితి ఏర్పడింది. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను విడుదల చేయాలి లేని పక్షంలో కార్మికులందరు కూడా ప్రతి మండలంలో సమ్మెలకు దిగుతారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల కృష్ణ, గణేష్, కోల అంజి, ప్రేమ రాజు, సురేషు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నిక





**ఐజ మేజర్ న్యూస్ :** గురువారం పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు హాలింపాషా జిల్లా కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో అయిజ మండల కేంద్రంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అలాగే జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హరిహరా జూనియర్ కళాశాల నందు పి డి ఎస్ యూ సభ్యత్వం నమోదు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సభ్యత్వం నమోదు మరియు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పి డి ఎస్ యు అయిజ మండల అధ్యక్షుడు మహేష్ మండల ఉపాధ్యక్షుడుగ కె.సూరి కార్యదర్శిగా కె రఘు సహాయ కార్యదర్శిగ రాజు కోశాధికారిగా వీరేష్ మండల కమిటీ నాయకులు గోవిందు, రాంచరణ్, తిమప్ప, చంద్రశేఖర్, నవీన్,ప్రసాద్, శివకుమార్, ప్రసాద్ గౌడ్, వినోద్ తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రతి గ్రామానికి విద్యార్థులకు బస్సులు, త్రాగునిటి సమష్య, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ను ఏర్పాటుకై పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమములో పి డి ఎస్ యు జిల్లా నాయకులు దినకర్ తదితరులు పాలుగొన్నారు.

## నిరుపేదలకు అండగా ఏంజెఆర్



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** నిరుపేదలకు అండగా ఏంజెఆర్ కృషి చేస్తున్నారని మండల బీజేపీ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో గుండాల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఏంజెఆర్) మృతురాలి కుటుంబానికి రూ.5000/-అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్, నరసింహ్మ, అంజయ్య, ఆంజనేయులు, బాల రాజు, బాలస్వామి, రాజు తదితరులు ఉన్నారు.

## ఆదిజాంభవుని జయంతి వేడుకలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఆది జాంబవ మహారాజు జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ మహనీయుడి చిత్రపటానికి దీపారాధన పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమానికి మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర నాయకులు మంచాల బిక్షపతి, జిల్లా నాయకులు శాంతయ్య కోస్గి యాదయ్య అంబేద్కర్ కృష్ణ రమేష్ శ్రీనివాస్ కరుణాకర్ నరసింహ చెన్నయ్య కొమ్ము బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ పాపులేషన్ డే పై ర్యాలీ




**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలో వరల్డ్ పాపులేషన్ డే దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అధిక జనాభా వలన కలిగే నష్టాలు అనర్థాలు వాటి వలన ఏర్పడే ఆర్థిక ఇబ్బందుల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ క్లే విన్ మార్క, డాక్టర్ అంజలి సి హెచ్ ఓ సిద్ధగౌడ హెచ్ ఎస్ కౌసల్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేట కు వెళ్లి మద్యం మత్తులో వ్యక్తి మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చిర్కపల్లి గ్రామానికి చెందిన కోనేరు పోశన్న (52) సంవత్సరాలు వ్యక్తి గొల్లపల్లి గ్రామస్థుడు కలిమొల్ల సూరయ్య తో కలిసి మంగళవారం రాత్రి కుందేళ్ళ వేటకు వెళ్లారు .అటునుంచి మరుసటి రోజు సమీప గ్రామానికి వేళ్లి మద్యం సేవించారు. అక్కడినుంచి చెన్నారం గ్రామ శివారులో మళ్ళీ వేటకు వెళ్లారు ఆ తరువాత పోషన్న కు మత్తు ఎక్కువ అయ్యి అక్కడే పడుకోవటం తో సూరయ్య ఒక్కడే ఇంటికి తిరిగి వచ్చాడు, పోషన్న ఇంటికి రాకపోవడం తో అతని కోసం అతని కుమారుడు ఎల్లస్వామి గొల్లపల్లి మరియు చెన్నారం గ్రామ శివారులో వెతుకుతుండగా గురువారం చెన్నారం గ్రామ శివారులో గల చంద్ర గుట్ట సమీపంలోని పోషన్న చనిపోయిన స్థితి లో కనిపించాడు. ఈ విషయం పై పోషన్న కుమారుడు ఎల్లస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రేవల్లి పోలీస్ ఎస్ ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. పోశయ్య మత్తులో ఇంటికి వెళ్ళామని లేవడంతో మత్తు ఎక్కువగా ఉండడంతో బోర్ల పడి పడి చనిపోయినట్లుగా ప్రాథమిక నిర్ధారణ కు వచ్చినట్టు ఎస్ ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తరువాత బంధువులకు అప్పగించినట్టు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయుతనిచ్చిన డీ ఎన్ ఆర్



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు మృతి చెందిన వారికి ఆర్థిక చేయూత నిస్తున్న డీ ఎన్ ఆర్ ప్రజల హృదయాల్లో ఉన్నారని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుడుముల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో గుండాల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డీ ఎన్ ఆర్) మృతురాలి కుటుంబానికి రూ.5000/-అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా రమేష్, నీరటి ఆంజనేయులు, గుండాల చెన్నయ్య, వర్సు రాజు, వెంకటయ్య, బంగారు, ప్రశాంత్, ప్రభాకర్, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన డిఈఓ ఇందిరా



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి మరియు మండలంలోని ఇతర పాఠశాలలలో విధులు నిర్వహిస్తు బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న సందర్భంగా ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం డిఈఓ ఇందిరా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని,పని చేసిన చోట మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, డి.ఆర్.విజయ్ .వై.రామన్న, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పండుగ సాయన్న విగ్రహావిష్కరణకై ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** బహుజన వీరుడు,తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు హాజరుకావాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ముదిరాజ్ నేతలు ఆహ్వాన పత్రిక అందజేశారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఈనెల 17వ తేదీ బుధవారం పాలమూరు జిల్లా హన్వాడ మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పేదప్రజల పక్షాన పోరాడిన యోధుడు, చరిత్ర మరిచిన వీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలక్రిష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు క్రిష్ణ ముదిరాజ్, ముదిరాజ్ నేతలు మైత్రి యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, విగ్రహావిష్కరణ కార్యక్రమ అధ్యక్షుడు పల్లెమోని యాదయ్య, రాఘవేంద్ర, శేఖర్, మేకల శివ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కత్తెర పురుగు నివారణకు డెలిగాట్ పిచికారి చేయాలి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో మొక్కజొన్న లో వచ్చే కత్తెరా పురుగు నివారణకు డెలిగాట్ కలుపు నాశిని లీటరుకు 0.5మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని జడ్చర్ల క్లస్టర్ ఏడీఏ ఆంజనేయులు,వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ రైతులకు సూచించారు. మొక్కజొన్న ఆకులపై వచ్చే గులాబీ రంగు చారాలకు 19-19-19 1కేజీ ఎకరా కి 200 లీటర్ ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. పంట దశను బట్టి అవసరానికి ఒక నీటి తడి ఇవ్వాలని సూచించారు.రైతులు పంటల సాగు, సంబంధించిన తెగులు నివారణ చర్యలను అవగాహన కలిగి ఉండాలని పలు రకాల సలహాలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## కాంప్లెక్స్ సమావేశాలు బోధనా సామర్థ్యాలను పెంచుతాయి



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయులలో బోధనా సామర్థ్యాలను పెంపొందిస్తాయని ఏఎంఓ విద్యాసాగర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడేబల్లూర్ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో గణితం ఉపాధ్యాయులు సముదాయం సమావేశం నిర్వహించారు. సమావేశం 50శాతం ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాడమిక్ ఇయర్ సంబంధించి నిజజీవితంలో విద్యార్థులు గణితాని ఏవిధంగా ఉపయోగిస్తారు. మాథ్స్ పై విద్యార్థులకు చిన్నప్పటినుండే నూతన ఆవిష్కరణలు, ప్రాజెక్టు వర్క్స్,నేర్చుకునే విధంగా మెరుగైన బోధన అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి ప్రోత్సాహించి విద్యాభివృద్ధి సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు గణిత బోధన పద్ధతులపై తగు సూచనలు ,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్, మండల నోడల్ ఆఫీసర్ నిజాముద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిషోర్ కుమార్, మాథ్స్ ఆర్పి నల్లే శివరాజ్, ఎంఐఎస్ నరేష్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బెల్లయ్య నాయక్ ను కలిసిన గిరిజన నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఎల్ హెచ్ పీ ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ను నవాబ్ పేట మండల గిరిజన నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండలాల్లో రాజకీయాలు నేర్పిన జ్ఞానీ ఎంతో మందిని ప్రజా ప్రతినిధులుగా,రాజకీయ నాయకులుగా తీర్చి దిద్దిన మా తండాలో మా రాజ్య అనే నినాదంతో ముందుకు వెళ్ళిన గురువర్యులు తండలాలను గ్రామ పంచాయతీ లుగా చేసిన మేధావి ఎస్టీలను 10% రిజర్వేషన్ కృషి చేసిన దిరుడు అని రాబోయే రోజుల్లో లంబాడి భాష ను రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లలో చేర్పించే అంశాన్ని తీసుకొని వివిధ రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన తమ నాయకుడు బెల్లయ్య నాయక్ అని అన్నారు. ఇటీవల తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్( ట్రికోర్)చైర్మన్ గా ప్రమాణ స్వీకరం చేసిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బెల్లయ్య నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల గిరిజన నాయకులు తులసి రామ్ నాయక్,వడ్త్య నీల్యా నాయక్,కేతవత్ భాస్కర్ నాయక్, మూడవత్ సంతోష్ నాయక్, కేతావత్ శంకర్ నాయక్,నేనవత్ రమేష్ నాయక్,మంగేశ్ నాయక్, ఠాగూర్ నాయక్,వడ్త్యా తుల్సిరం,ప్రేమ్ కుమార్ నాయక్,కేతవాత్ గోపాల్ నాయక్, వడ్త్యా భాస్కర్ నాయక్, కేథావత్ గోపాల్ నాయక్,ముడవాత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబగద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లోని ఎర్రవల్లి ఇటిక్యాల మండలాలలో గురువారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భగవాన్‌కి సిఎంఆర్ఎఫ్ ద్వారా 16500/- రూపాయల చెక్కును ఎమ్మెల్యేఅందించారు. మరియు వల్లూరు గ్రామానికి చెందిన రామగోవిందుకి సిఎంఆర్ఎఫ్ ద్వారా 27,000/-రూపాయల చెక్కును స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించారు.ఎమ్మెల్యే వెంటా ఆర్. కిషోర్ ఎంపీపీ స్నేహశ్రీధర్ రెడ్డి, రంగారెడ్డి. సుధాకర్, లోకా రెడ్డి, సుందర్, తిమ్మారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ జానకి




**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ జానకి దరావత్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్లో వివిధ రకాల కేసులు, ఫిర్యాదు దారులకు నేరుగా వారి దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసుల పనితీరు ఎలా ఉంది అని ఆరా తీసారు.ప్రజల సమస్యలను పోలీసు స్టేషన్లో న్యాయం జరిగేలా చూడాలని ఎస్సై విక్రమ్ ను సందేశించారు.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తగిన విధంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై విక్రమ్ ను ఆదేశించారు.పోలీసు స్టేషన్ లో గత కొన్ని రోజులుగా వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి బాదితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్సై విక్రమ్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటిస్తున్నట్లు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు ఇందిరానగర్ కాలనీలో పర్యటన, 9 గంటల 30 నిమిషాలకు కల్వకుర్తి బస్ స్టాండ్‌లో నూతన బస్‌ల ప్రారంభం, 10గంటలకి స్టేడియం గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

# కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబం వారికి సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మరికల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇట్టి చెక్కులను దుర్వినియోగం చేసుకోకుండా చూసి ఖర్చు చేసుకోవాలన్నారు. ఇంటి యజమాని అకౌంట్లో డబ్బులను వేయడం జరుగుతుందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించిన 6 సంక్షేమ పథకాలను నిరుపేదలను గుర్తించి అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇట్టి పథకాలను దశలవారీగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల తహసీల్దార్ సునీత, మండల ఆర్ఐ డి.శ్రీశైలం, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెళగొంది వీరన్న,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎన్.శ్రీనివాసరెడ్డి,జిల్లా బీసీ సంఘం జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు టైసన్ రాఘవేంద్ర, జంగిడి రవి, జంగిడి ఆంజనేయులు .మంగలి రాఘవేంద్ర, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలలో నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు జూన్ 29న నారాయణపేట జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో రాష్ట్రస్థాయి కి 30 మంది ఎంపిక కాగా ,అందులో మక్తల్ నుండి రాష్ట్రస్థాయి ఎంపికలకు, ఎంపికైన 15 మంది బాల బాలికలు హైదరాబాద్ హకీంపేట క్రీడా పాఠశాలలో ఈ నెల 12న జరుగు ఎంపికలకు, గురువారం తరలి వెళ్ళి నట్లు కోచులు విశ్రాంత బి. గోపాలం,సి.అమ్రేష్ గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు, ఎంపికైన 15 మంది బాలబాలికలకు గత 12 రోజులుగా ఉదయం, సాయంత్రం 7 క్రీడ అంశాలలో జిల్లా సైకిలింగ్, షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణను పిఈటిలు అమ్రేష్,రమేష్ ఇచ్చారని, రాష్ట్రస్థాయిలో తప్పకుండా రాణించి , క్రీడా పాఠశాలలకు ఎంపిక అవుతారని బి.గోపాలం ఆశాభావాన్ని వెలిబుచ్చారు. గత సంవత్సరము ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 12 మంది క్రీడా పాఠశాలకు ఎంపిక కాక, మక్తల్ నుండి ఏడు మంది ఎంపికయ్యారని బి.గోపాలం తెలిపారు. బాల బాలికలను జిల్లా డివైయస్ఓ వెంకటేష్ శెట్టి, విశ్రాంత పీఈటి బి.గోపాలం అభినందించారు. రాష్ట్రస్థాయి ఎంపికలలో 33 జిల్లాల నుండి 1500 మంది బాలబాలికలు పాల్గొంటారని, వీరిలో 9 క్రీడ అంశాలలో క్రీడా ప్రతిభను చాటిన అరవై మంది బాలికలను, అరవై మంది బాలురను క్రీడా పాటశాలకు ఎంపిక చేస్తారని బి.గోపాలం తెలిపారు.

## ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం

### - టీయుడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఉస్మానియా యూనివర్శిటీలో నిరుద్యోగుల ఆందోళన కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ ప్రతినిధిపై భౌతిక దాడికి దిగిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు నాయక్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో భాగంగా కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ ఛానల్ ప్రతినిధి పై అకా రణంగా, అమానుశంగా భౌతిక దాడులకు పాల్పడుతూ చొక్కా గల్లా పట్టుకొని లాక్కెళ్లడం అప్రజాస్వామికమని వ్యాఖ్యానించారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటూనే ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు, పాలకులకు వారధిగా నిలిచే జర్నలస్టులపై పోలిసులు అకారణంగా దాడి చేయడం సరైంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి శ్రీచరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణ మన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ జర్నలిస్టుల పట్ల దాడులకు పాల్పడడం రాష్ట్రంలో ఎక్కడో అక్కడ అడపాదడపా జరుగుతూనే ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన పోలీసుల పట్ల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో పర్యటించిన ట్రైని కలెక్టర్లు







**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ దర్శన్ లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ట్రైని కలెక్టర్లు గురువారం పర్యటించాటు. తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన 2023 బ్యాచ్ కు చెందిన ఐఏయస్ ట్రైనీ కలెక్టర్లు ఉమా హారతి - వికారాబాద్ జిల్లా, అజ్మీర సంకేత్ కుమార్ - నిజామాబాద్, గరిమ నరుల - నారాయణపేట, అభిగ్యాన్ మాల్వియా - ఆదిలాబాద్, అజయ్ యాదవ్ - కరీంనగర్, మృనాల్ శ్రేష్ట - ఖమ్మం, మనోజ్ - సంగారెడ్డి లు జోగులాంబ గద్వాల జిల్లాను శిక్షణలో భాగంగా సందర్శించారు. జిల్లాకు చేరుకున్న ట్రేని కలెక్టర్లు ముందుగా జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని సందర్శించుకున్నారు. అనంతరం నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో కలిసి జిల్లాలో అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో చేనేత కార్మికులను కలిసి చేనేత మగ్గాలు, వస్త్రాల తయారీ విదానాన్ని పరిశీలించారు. బట్టలు తయారీ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల దుకాణం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత, జూలి శాఖ అధికారి గోవిందయ్యా, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్,
మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757